నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శనివారం 14 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 14, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12



నిపుణ IVలో..

# బీఆర్ఎస్ సన్నద్ధం

వంద ఓటర్లకు ఒక ఇన్‌చార్జి నియామకం

పోలింగ్ కేంద్రాలకు ఒక కన్వీనర్

ప్రతి పది గ్రామాలకు ఒక పార్టీ సమన్వయ కర్త

నియోజకవర్గాల వారీగా

క్యాంపెయిన్ ఇన్‌చార్జిల నియామకం

ప్రచారం, కార్యకర్తల పనితీరుపై పర్యవేక్షణ

ప్రచారంలో అభ్యర్థుల దూకుడు

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

ఆదేశాలతో ప్రణాళికలు

గెలుపే లక్ష్యంగా కసరత్తు

అభ్యర్థులు దొరక్క తలపట్టుకుంటున్న

ప్రతిపక్షాలు

## ఎన్నికలకు పూర్తి స్థాయి ప్రణాళికలతో సిద్ధం

**ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ జోరు పెంచింది.** ఎన్నికల ప్రకటనకు ముందే సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్షాలకు షాకిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీ తరపున సిట్టింగులకే మళ్లీ అవకాశం ఇవ్వగా, సంగారెడ్డి నుంచి మాజీ ఎమ్మెల్యే, హెచ్‌డీసీ చైర్మన్ చింతాప్రభాకర్ బరిలో దిగనున్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సూచనల మేరకు అభ్యర్థులంతా ఎన్నికలపై కసరత్తులు చేస్తున్నారు. భారీ మెజార్టీయే లక్ష్యంగా పార్టీ అధిష్టానం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రత్యేకంగా ఇన్‌చార్జిలను నియమించడంతో పాటు నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో ఎన్నికల పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక గ్రామంలో ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జి, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక కన్వీనర్‌ను నియమించింది. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో పది మంది కార్యకర్తలకు ఎన్నికల బాధ్యతలు అప్పగించనున్నది. ప్రచార నిర్వహణతో పాటు కార్యకర్తల పనితీరును పర్యవేక్షించేందుకు క్యాంపెయిన్ ఇన్‌చార్జిలను ప్రకటించింది.

- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), అక్టోబర్ 13

**వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా** పదేండ్లలో చేపట్టిన అభివృద్ధిని గడపగడపకూ వివరించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తలు,బూత్‌కమిటీ నాయకులు, సోషల్ మీడియా విభాగం ప్రతినిధుల సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం వావిలాల గ్రామ సర్పంచ్ నవనీత్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

- పటాన్‌చెరు, అక్టోబర్ 13

# పదేండ్ల ప్రగతిని వివరించండి

రూ.తొమ్మిది వేల కోట్లతో

పటాన్‌చెరు సమగ్రాభివృద్ధి

ఓటు అడిగే నైతిక హక్కు

ప్రతిపక్షాలకు లేదు

నోట్ల కట్టల కాంగ్రెస్ పార్టీ, మతతత్వ

బీజేపీని తరిమి కొట్టండి

పటాన్‌చెరు ఎమ్మెల్యే

గూడెం మహిపాల్ రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన

వావిలాల సర్పంచ్ నవనీత్ రెడ్డి

8



ఎమ్మెల్యే గూడెంను మరోమారు గెలిపించుకోవాలని పిలుపునిస్తున్న శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి



## ఎస్పీగా చెన్నూరి రూపేశ్

నూతన ఎస్పీగా చెన్నూరి రూపేశ్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రూపేశ్ ఇప్పటి వరకు హైదరాబాద్‌లో డీసీపీగా విధులు నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఎస్పీ రమణకుమార్ స్థానంలో ఆయనను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

3

# ఎన్నికలు సజావుగా చేపట్టాలి

- నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- నిబంధనల మేరకు నడుచుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి శరత్‌కుమార్
- రిటర్నింగ్ అధికారి, అంబేద్కర్ మైదానం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

8



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్

